

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 13 | మే | 2025 | పేజీలు : 19


# 14న గ్రేటర్ వరంగల్‌కు విదేశీ సుందరీమణుల రాక

- వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు
- వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు
- వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షో బోట్, వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సూచనలు చేసిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్



హన్మకొండ సూర్య ప్రతినిధి, మే 12, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన (బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో మిగతా 2లో..



# సరస్వతీ పుష్కరాలకు సర్వం సిద్ధం

- కాళేశ్వరంలో ఈనెల 15 నుండి పుష్కరాలకు అంకురార్పణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పుష్కరాల ప్రారంభోత్సవం
- వివిధ రాష్ట్రాల నుండి తరలిరానున్న పీఠాధిపతులు
- పుష్కరాల సందర్భంగా సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరణ
- భక్తుల కోసం మొట్టమొదటిసారి ప్రత్యేకంగా టెంట్ సిటి ఏర్పాటు
- చివరి దశకు చేరిన పుష్కర అభివృద్ధి పనులు
- భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగం
- జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాట్ల పర్యవేక్షణ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి /కాళేశ్వరం మే12 మేజర్ న్యూస్ సూర్య: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన త్రివేణి సంగమ కాళేశ్వర పుణ్యక్షేత్రం సరస్వతి పుష్కరాలకు సర్వం సిద్ధమైంది. ఈనెల 15 నుండి 26 వరకు 12 రోజులపాటు జరిగే పుష్కరాలకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుండి సరస్వతి పుష్కరాలలో పుణ్యస్నానం ఆచరించేందుకు మిగతా 2లో..

## ఎరుకల ఆత్మగౌరవం కోసమే వచ్చా

- నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తా
- కేసీఆర్ నేతృత్వంలో పేదలకు సంక్షేమ ఫలాలు
- తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- నాంచారమ్మకు ప్రత్యేక పూజలు



2 లో

## ఎండ తీవ్రతకు రైతు మృతి



2 లో

## రానున్న రోజులలో భక్తులకు అనుకున్నస్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం

మంత్రి సీతక్క

2 లో




సూర్య

విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ అర్బన్ పరిధిలో న్యూస్ కంట్రి బ్యూటర్లుగా పని చేయుటకు అసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

వరంగల్ అర్బన్ పరిధిలో...

కార్పొరేషన్, ఎనుమాముల మార్కెట్, న్యూ శాయంపేట, వరంగల్ క్రైమ్, ఖిలావరంగల్, కరీమాబాద్, పోచమ్మమైదాన్

హనుమకొండ అర్బన్ పరిధిలో...

మడికొండ, కె.యు., భీమారం, నయీంనగర్, బాలసముద్రం, సుబేదారి, వేలేరు, హనుమకొండ టౌన్.

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

బి.పురుషోత్తం

సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్

9885221755

# సరస్వతీ పుష్కరాలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

భక్తులు తరలిరానుండడంతో ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టారు. గత నెల రోజులుగా జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజుల క్రితం మంత్రి శ్రీధర్ బాబు పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పుష్కరాలకు అంకురార్పణ జరగనుంది. ఈ సందర్భంగా కాళేశ్వరంలో ఏర్పాటుచేసిన సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించనున్నా



రు. వివిధ రాష్ట్రాల నుండి పీఠాధిపతులు తరలిరానున్నారు. గవర్నర్ తో



పాటు రాష్ట్ర మంత్రులు కూడా పుష్కరాల సందర్భంగా కాళేశ్వరానికి వస్తుండడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మొట్టమొదటిసారి సరస్వతి పుష్కర యాప్ ను భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం విడుదల చేసింది. కాళేశ్వరంలో పుష్కర అభివృద్ధి పనులు చివరి దశకు చేరడంతో అధికార యంత్రాంగం అక్కడే మకాం వేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం ఎల్ఈడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేస్తున్నారు.12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సరస్వతీ పుష్కరాలు 12 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు.



### ఈ నెల 14న గ్రేటర్ వరంగల్ కు

## విదేశీ సుందరీమణుల రాక



మొదటి పేజీ తరువాయి..

అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ కు చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు రైతు మృతి



పెద్దవంగర, మే 12, (సూర్య న్యూస్); తీవ్రమైన ఎండకు రైతు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సోమవారం పెద్దవంగర మండలంలోని పోచంపల్లి రామోజీ తండాకు చెందిన రైతు గుగులోత్ కిషన్ (60) ధాన్యం కొనుగోలు కేంద్రంలో తనకున్నటువంటి ధాన్యాన్ని తూర్పార పడుతున్న క్రమంలో వడదెబ్బకు గురై స్పృహ కోల్పోగా వెంటనే ఐకెపి సభ్యులు ప్రథమ చికిత్స కోసం ఆర్ఎంపి వద్దకు తీసుకువెళ్లే క్రమంలో మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.



## రానున్న రోజులలో భక్తులకు అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం

### మంత్రి సీతక్క



మంగపేట, మే 12, మేజర్ న్యూస్ సూర్య: మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానం వద్ద రానున్న రోజు లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరు గుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల వసతు లను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావ లసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జి, మంగపేట మండలం ఎమ్మార్వో, సంబంధిత శాఖ అధికారులు, ఆలయ పూజారులు ఉన్నారు.

## ఎరుకల ఆత్మగౌరవం కోసమే వచ్చా



వెంకటాపూర్(రామప్ప) మే 12 మేజర్ న్యూస్ సూర్య: ఎరుకల ఆత్మగౌరవం కోసమే హైదరాబాద్ నుంచి ఇంత దూరం వచ్చానని, నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని, మరింత రెట్టింపు ఉత్సాహంతో ఉత్సవాలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మండలంలోని రామాంజాపూర్ గ్రామపంచాయతీ పరిధి పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో ఎరుకల సంఘం నాయకులు టీఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల కవితకు సాదరంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం కవిత మాట్లాడారు. ఎరుకల ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం, మన సంస్కృతి ఇది అని చెప్పుకోవడం కోసం ఇవాళ ఇక్కడి కార్యక్రమం జరుగుతుందన్నారు. సంస్కృతిని రక్షించుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వం కూడా చేయూతనందించాలని కోరారు. ములుగు నుంచి మంత్రివర్యులు సీతక్క ఉన్నారు కాబట్టి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా కోరుతున్నానన్ని అన్నారు. ఇదివరకు చందులాల్ , సత్యవతి రాథోడ్ పనిచేసినప్పుడు అందరు కూడా శ్రద్ధ పెట్టి ఈ ఉత్సవాలకు చేయూత అందించారని అన్నారు. ఎరుకల కులస్తులు వెనుకబడి ఉన్నారని, వీరికి ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి అనేక కార్యక్రమాలు ఇదివరకు పెద్దలు కేసీఆర్ నేతృత్వంలో చేపట్టడం జరిగిందనీ ,ఎరుకల ఎంట్రప్రెన్యూర్స్ స్కీన్ స్కీమ్ అని చెప్పి చాలా పెద్ద ఎత్తున ఎరుకల నుంచి పారిశ్రామికవేత్తలు రావాలని చెప్పి కేసిఆర్ ఆలోచన విధానంతోనే మంచి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అటువంటి కార్యక్రమాలు ఏ పార్టీ అధికారంలో ఉన్నాసరే కమ్యూనిటీస్ డెవలప్మెంట్ ఆగకుండా ప్రభుత్వాలు పనిచేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాన్నన్నారు. ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఇలాగే జరగాలని కోరుకుంటు న్నానని అన్నారు. అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మాజీ జెడ్పీటీసీ రుద్రమదేవి అశోక్, మల్క రమేష్, ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాటి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, నాయకులు ఆనంద్, కేంసారం నాగులు, సురేష్, రవి, నరేష్, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి నాయకులు పల్లకొండ భాస్కర్, పాలకుర్తి సురేష్, కేతిరి సారయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో భూపాలపల్లి

# సిఐ దంపతుల పూజలు



గణపురం మే 12 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వైశాఖమాస వ్యాస మాస పౌర్ణమి సోమవారం పర్వదిన సందర్భంగా వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు. అనంతరం గోశాలకు గోమాతను అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎంసెట్ లో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



గీసుగొండ మే 12 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ఇంజినీరింగ్ విభాగంలో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ చందా రమణకర్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. ఎంసెట్ ఫలితాల్లో 12 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ లో, ఇద్దరు విద్యార్థులు అగ్రికల్చర్,ఫార్మసీలో సీటు సంపాదించినట్లు తెలిపారు.విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల కృషితో ఎంసెట్ లో ఉత్తమ ర్యాంకులు పొందినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మహేందర్,చందన ప్రసాద్,రమేష్, లైబ్రేరియన్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రెస్ క్లబ్

# నూతన కమిటీ ఎన్నిక




కాళేశ్వరం మే 12(మేజర్ న్యూస్ సూర్య): భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక జరిగింది.సోమవారం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షునిగా రెవెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా



నాగుల సంతోష్ ,ఉపాధ్యక్షులుగా మహమ్మద్ వాలి, ఇనుముల సడవలి, సంయుక్త కార్యదర్శిగా తోట చంద్రశేఖర్, కోశాధికారిగా భాస్కర ఆచార్యులు, కార్యదర్శిగా కామిడి భాస్కర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా కీర్తి శ్రావణ్,నీలం శ్రీకాంత్,కోరుకొప్పుల సదాశివ్, ఆరవెల్లి సంపత్ కుమార్, రెవెల్లి రాజబాబు, కొండగొర్ల సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాపర్లు తడక సుధాకర్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ తప్పనిసరి నిబంధనను ఎత్తివేయాలి !



కాటారం, మే12, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ తప్పనిసరి నిబంధనను ఎత్తివేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకానికి సిబిల్ స్కోర్ తప్పనిసరి నిబంధనను ముడి పెట్టడం వల్ల నష్టపోయేది అత్యధికంగా ఎస్సి, ఎస్టి, బీసీ లేనని తక్షణమే నిబంధనను ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం మెలికలు పెట్టడం ఏమాత్రం సబబు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ వికాసం ఇచ్చే రుణాలకు మెలక పెట్టే ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపాన ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఊసే లేదని, లక్ష నుండి 4 లక్షల నిబంధనతో పేదల బతుకులలో ఎలాంటి మార్పు రాదని అన్నారు. 10 లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని , సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, సహాయ కార్యదర్శి మినుగు నాగేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దారకొండ సూర్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సమ్మయ్య జన్మదిన వేడుకలు



కాటారం, మే 12, మేజర్ సూర్య న్యూస్: ఆదర్శ కాలనీ ఆధ్వర్యంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకానీ సమ్మయ్య జన్మదిన వేడుకలను తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మయ్య ప్రజాసేవలో అనునిత్యం పేద ప్రజల కోసం సహాయపడటంలో ముందుండే వ్యక్తి అని, భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్, హత్కర్ హట్కర్ రమేష్ నాయక్, గడ్డం కొమరయ్య, కుమ్మరి అశోక్, పంతకాని మల్లికార్జున్, పున్నం రమేష్, పెనుగొండ బాపు, బీరెల్లి మహేష్, దుంపల నవీన్, వెనుగంటి శశిధర్ రెడ్డి, మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాటారం, మే 12, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండలం లో సోమవారం పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. గారెపల్లి గ్రామంలో చీమల రమేష్ మరణించగ వారి పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు . కొత్తపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పెద్ది లక్మయ్య కూతురు మౌనిక ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . ఆదివారం పేట గ్రామంలో చిర్ల రాజిరెడ్డి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్ట మధు వెంట జక్కు రాకేష్ ,జోడు శ్రీనివాస్,వూర వెంకటేశ్వర్రావు ,గాలి సడువలి,పంతకాని సడువలి ,ఉప్పు సంతోష్ ,ముల్కలపల్లి శ్రీలక్ష్మి ,తైనేని సతీష్ ,మానేం రాజబాపు ,హనుమల రమేష్ ,మెడిగడ్డ దుర్గారావు ,పెద్ది లక్మయ్య ,పాగేసమ్మయ్య ,దేవనాయక్ ,రాజకుమార్ ,మహేష్,కోట రమేష్ ,రత్న రమేష్ రెడ్డి ,దుర్గం రాజేష్ ,ముంత బాపు ,రాకేష్ ,తుంబర్ల రమణ ,బోడ తిరుపతి ,తుల్సేగారి శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రి బాధ్యత వహించాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



కాటారం, మే 12, మేజర్ సూర్య న్యూస్: ఇసుక లారీలతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు మంథని ఎమ్మెల్యే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన తుల్సేగారి రాజలింగు కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్బాలు పలికిన మంత్రి 17 నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 17 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే అనేక మంది బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక లారీ ప్రమాదాలకు మంత్రి బాధ్యత వహించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్ ,జోడు శ్రీనివాస్,వూర వెంకటేశ్వర్రావు ,గాలి సదువలి,పంతకాని సదువలి ,ఉప్పు సంతోష్ ,ముల్కలపల్లి శ్రీలక్ష్మి ,తైనేని సతీష్ ,మానేం రాజబాపు ,హనుమల రమేష్ ,మెడిగడ్డ దుర్గారావు ,పెద్ది లక్మయ్య ,పాగేసమ్మయ్య ,దేవనాయక్ ,రాజకుమార్ ,మహేష్,కోట రమేష్ ,రత్న రమేష్ రెడ్డి ,దుర్గం రాజేష్ ,ముంత బాపు ,రాకేష్ ,తుంబర్ల రమణ ,బోడ తిరుపతి ,తుల్సేగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ అర్బన్, మే 12, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు . సోమవారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర లో నిర్మాణంలో ఉన్న లేబర్ ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులన్నీ నిర్దేశిత గడువు లోగ పూర్తి అవ్వాలని త్వరగా అందుబాటులో కి తీసుకరావాలని తెలిపారు. పనులన్నీ నాణ్యత తో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు . కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి, ఈ రాజ్ కుమార్, ఏ ఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు



# కళ్యాణం కమనీయం

### వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం

### -అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్త జనం

### -ఈ వేడుకలో పాల్గొన్న సూర్య రామ్ దంపతులు

మంగపేట, మే 12, సూర్య(మేజర్ న్యూస్ ):రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఈ నెల 8 నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలలో భాగంగా సోమవారం భద్రాచలం శ్రీ



సీతారామ చంద్ర స్వామి వారి ఆలయ అర్చకులు మురళి కృష్ణమా చార్యుల బృందం ఆధ్వర్యంలో చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి లక్ష్మీ సమేత నృసింహ స్వామి





కళ్యాణ మహోత్సవ వేడుకను చూడముచ్చటగా జరిపించారు. ఈ వేడుకలో భాగంగా స్వామి వారి విగ్రహాలకు అర్చకులు కోనేటి జలాలతో అభిషేకం నిర్వహించి అనంతరం చూడ ముచ్చటగా పట్టు వస్త్రాలు అలంకరించారు. అనంతరం జీలకర్ర బెల్లం పెట్టి, అభిజిత్ లగ్నంలో అర్చకులు మేళతాలల మధ్య అంగరంగ వైభవంగా మాంగళ్య దారుణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించారు. అనంతరం స్వామి వారికి మొక్కులు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**-పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి**

హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రి దనసరి అనసూయ సీతక్క పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య రామ్ కుటుంబ సభ్యులతో వేడుకలో హాజరై స్వామి వారికి మొక్కులు సమర్పించారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) వత్సల్ టొప్పోతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా



బయ్యారం మండలం ఇరుసులాపురం గ్రామానికి చెందిన రామగిరి శ్రీను తను వికలాంగుడినని తన తండ్రి కూడా వికలాంగుడని తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు కమిటీ ద్వారా జాబితాలో వచ్చిందని కానీ తర్వాత గ్రామ కార్యదర్శి తన తల్లికి 57 సంవత్సరాలు ఉన్నందున ఇల్లు మంజూరుకు అర్హత లేదని అంటున్నారని దయచేసి తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇవ్వగలరని కోరారు.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి స్రవంతి తన భర్తకు దూరంగా ఉంటూ పాపతో ఒంటరిగా జీవిస్తున్నానని ప్రస్తుతం తన అమ్మమ్మ దగ్గర ఉంటున్నానని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి కొరకు కాంట్రాక్టు జాబ్ కానీ అంగన్వాడి లో ఉద్యోగం గానీ ఇప్పించగలరని కోరారు అదేవిధంగా తన అమ్మమ్మ పేరు మీద ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ జాబితాలో వచ్చినప్పటికీ గ్రామ కార్యదర్శి తన అమ్మమ్మ 60 ఏళ్ళు ఉన్నదని అర్హత కాదని చెప్పారు..తనకున్న 112 గజాల స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని కోరారు. మహబూబాబాద్ పట్టణం రెడ్డి బజారుకు చెందిన కె.జ్యోతి తనకు డాక్టర్ కుమారస్వామి హాస్పిటల్ వద్ద 96 గజాల ఇంటి స్థలం ఉన్నదని దానిని ఇతరులు ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించుకున్నారని అట్టి నా యొక్క స్థలాన్ని తిరిగి నాకు అప్పగించగలరని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (85) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి లో డిసిఒ వెంకటేశ్వర్లు, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నరసింహామూర్తి



,బి.సి. డెవలప్మెంట్ అధికారి నరసింహా స్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డిపిఓ హరిప్రసాద్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, హౌసింగ్ అధికారి రాజయ్య,ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, అడిషనల్ డిఆర్డిఏ జయశ్రీ, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భూములకు భూభారతితో భరోసా

## జిల్లా కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట మే 12 మేజర్ న్యూస్ సూర్య: ప్రజల భూములకు భద్రత భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగానే భూభారతి చట్టం తీసుకు వచ్చినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వర్ధన్నపేట మండలం దమన్నపేట, రామవరం గ్రామాలలో నిర్వహించిన







రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కును పనితీరును కలెక్టర్ పరిశీలించారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతుల భూముల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే ఎవరు ఆందోళన పడవద్దు అన్నారు. జిల్లాలో వర్ధన్నపేట మండలం పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామ సదస్సులు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు సైతం సులభంగా అర్థం చేసుకునేలా భూభారతి పోర్టల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయ్ సాగర్, పర్యవేక్షకులు రమేష్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట టౌన్, మే 12, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటలోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వార్షిక కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు దేవాలయ ప్రధాన అర్చకులు ఆశీస్సులు అందించారు. శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, భక్తజనం పాల్గొన్నారు.



# చారిత్రాత్మకమైన సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా రామప్ప

## మిస్ వరల్డ్ బృందం పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి మే 12 (మేజర్ న్యూస్): మిస్ వరల్డ్ –2025 పోటీల్లో పాల్గొనే బృందం వస్తున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలనీ, అలాగే రూట్ మ్యాప్ ప్రకారం ఈ ప్రాంతాలను క్షుణ్ణంగా పోలీసు బృందాలు తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ –2025 సుందరిమణు లు ఈ నెల 14వ తేదీన రామప్ప ఆలయం సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం ఏర్పాట్లపై జిల్లా ఉన్నత అధికారులతో ఎస్పీ శబరిష, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న మిస్ వరల్ అందాల పోటీల్లో పాల్గొనే దాదాపు 35 మంది సుందరి మణులు హైదరాబాద్ నుంచి తెలంగాణ జరూర్ ఆనా.. అనే టైటిల్ తో రూపొందించిన ఏసీ బస్సులో రామప్పకు నేరుగా చేరుకుంటారని తెలిపారు. రామప్ప సందర్శించే సుందరి మణులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు దగ్గరుండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. ఆయా విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిం చాలని సూచించారు. అధికారులు బాధ్యతయుతంగా తమకు అప్పగించిన విధులను సమర్ధవం తంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి సుందరిమణుల పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వారి పర్యటన సందర్భంగా చేపట్టిన అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. రామప్ప ఆలయ సందర్శన ప్రపంచ సుందరి మణులకు ఒక తీపి జ్ఞాపకంగా ఉండాలని, ఆ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సుందరిమణులు అబ్బురపడేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.అధికారులు తమకు కేటాయించి సీట్లలో ముందుగానే కూర్చోవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలు అందజేసిన ఎన్ ఆర్ ఐ దంపతులు



గణపురం మే 12 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు అమెరికా కాలిఫోర్నియాలో నివాసముంటున్న అట్లూరి తులసి పునీత్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. అట్లూరి తులసి తల్లిదండ్రులు అట్లూరి ఉదయలక్ష్మి జగన్ మోహన్ రావు దంపతులు. సోమవారం పర్వదినం సందర్భంగా తులసి పునీత్ దంపతుల పేరున అభిషేకం నిర్వహించారు. అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన తులసి, పునీత్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## వైభవంగా దత్తాత్రేయ, వీర సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ఠాపన మహోత్సవం

### ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన పెద్దతూండ్ల

### హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీను బాబు



మల్హార్, మే 12 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీహనుమత్ దత్తాత్రేయ సహిత రాజరాజేశ్వరి పంచాయతన దేవాలయంలో సోమవారం వైశాఖ పౌర్ణమి రోజున వేద మంత్రోచ్ఛరణలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహా యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమం, మహా స్నపనం, పూర్ణాహుతి, హవన సమాప్తి అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే గాదంపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శ్రీ వీర సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు హజరై ప్రత్యక పూజలు నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ వీర సుబ్రహ్మణ్య స్వామి దీవెనలతో మంథని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, మంత్రి రాజసమ్మయ్య, సీనియర్ నాయకులు అజ్మీర రాజు నాయక్, జక్కుల వెంకటస్వామి యాదవ్, బండ విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల రవిందర్, రమణ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### ప్రజావాణి ఫిర్యాదులు 53

### జిల్లా అదనపు కలెక్టర్ జి.సంపత్ రావు

ములుగు, సూర్యప్రతినిధి మే 12 మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు





స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

వర్ధన్నపేట, మే 12 (మేజర్ న్యూస్ సూర్య) : కార్మిక వ్యతిరేఖ విధానాలను కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వ వెంటనే ఉపసమరించుకోవాలని ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు ముక్కెర రామస్వామి, మాలోత్ సాగర్, గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్యలు అన్నారు. సోమవారం వర్ధన్న పేట పట్టణ కేంద్రంలో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మా ట్లాడుతూ ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20వ తేదిన నిర్వహి స్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించు ని కార్మిక వ్యతిరేక నా లుగు లేబర్ కోడ్లను తక్షనమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటాల ద్వారా 100ఏళ్ల క్రితం సాదించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్ధానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిన బిజేపి ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవ






త్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పో ట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడు లను అమలులోకి తెస్తున్నారన్నారు. 12 గంటల పనిని చట్ట బద్దం చేస్తున్నా రని విమర్శించారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నదని కార్మిక సంఘాల రి జిస్ట్రేషన్ కడినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజిపి ప్రభుత్వం బరితెగించిదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలో తొక్కి కార్మికులుగా గుర్తించకుండా వెట్టి చాకిరి చేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. నాలుగు లెబర్ కోడులను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాల అవసరమన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ తుమ్మల సాంబయ్య, ఏఐటియు సి మండల నాయకుడు ఆరెల్లి రవి, తుమ్మల విజయ్, బాబు, లక్ష్మణ్, పద్మ, ఎం శ్రీను, పిరని బిక్షపతి, కృష్ణ, కుమారస్వామి, రాములు, పాల్గొన్నారు.




## పిహెచ్సి కి వైద్య పరికరాలు అందజేసిన ఏఎమ్మార్

### వైద్య సేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలి

### ఏఎమ్మార్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీకాంత్

మల్హార్,మే 12 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఉపరితల బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సియస్ఆర్ నిధులతో 2 లక్షల విలువ గల వైద్య పరికరాలను ఏఎమ్మార్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీకాంత్ సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి వినయ్ భాస్కర్ కు అందజేశారు. ఇందులో ఈసిజీ మిషన్, ఫ్రిడ్జ్, నెబ్లైజర్, కంప్యూటర్, ప్రింటర్, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సిబిపి కెమికల్స్, ఎక్సేరే ఫిలిమ్స్, ఎక్సేరే కెమికల్స్ తదతర వాటిని అందజేశారు. ఈ అవకాశాన్ని గ్రామస్థులు వినియోగించుకోవాలని ఏఎమ్మార్ జనరల్ ఫిజీషియన్ శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ డిజిఎం రమేష్ బాబు, సియస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్, హెచ్ఆర్ అడ్మిన్ ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కి బలమైన మండలం గీసుగొండ



గీసుగొండ మే 12 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్టమైన నాయకత్వాన్ని సంస్థాగత నిర్మాణంలో ప్రోత్సహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం గీసుగొండ మండలం కొనాయమాకులలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో గీసుగొండ,సంగెం మండలాలతో పాటు 15,16,17 డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,పిసిసి పరిశీలకులు గా ఎమ్మెల్సీ ఎండి అమిర్ అలీ ఖాన్,పిసిసి అబ్జర్వర్ రవిచంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ కి బలమైన మండలం గీసుగొండ అని, ఒకప్పుడు బలహీనంగా ఉన్న సంగెం మండలం బలమైన మండలంగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఎన్నికలు పండుగ వాతావరణం లో జరుపుకోవాలని,పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ

**బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి**

**పార్టీలో గ్రూపులు పెట్టొద్దు...కష్టపడ్డ వారికే పదవులు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**

**పిఎస్ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ**

**సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం**

**హాజరైన గీసుగొండ,సంగెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



చేయాలని,బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని,కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అద్యక్షులు,మండల, డివిజన్ అధ్యక్షులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.



## పాత చెక్ డ్యామ్ లను పునర్ పరిశీలన

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**

తొర్రూర్మే 12 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని గుర్తురు గ్రామంలోని పాత చెక్డ్యామ్ లను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి. సోమవారం, పునర్ పరిశీలించారు. గతంలో గ్రామ పరిధిలో ఉన్న పాత చెక్ డ్యాముల పనితీరును కాలంతో పాటు దెబ్బతిన్న చెక్డ్యామ్ పరిస్థితిని, గ్రామ రైతులను అడిగి తెలుసుకున్నారు. నిల్వ సామర్థ్యం, నీటి ప్రవాహం వల్ల పంటలకు కలిగే ప్రభావం తదితర విషయాలను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెక్డ్యామ్ వంటి నీటి పారుదల సదుపాయాలు గ్రామీణ వ్యవసాయానికి ఆధారమన్నారు. ఇది పునరుద్ధరించాల్సిన అవసరం చాలాఉందని తెలిపారు. డ్యామ్ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయింపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటాం, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.





## చీకటి ప్రభాకర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**ఎమ్మెల్యే మురళి నాయక్**

**ప్రభాకర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి**

**నివాళులర్పించిన ఎమ్మెల్యే**

నెల్లికుదురు మే 12 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి ప్రభాకర్ గౌడ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్అన్నారు. సోమవారం మండలంలోని ఆలేరు గ్రామానికి చెందినచీకటి ప్రభాకర్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండిపడి మరణించడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుని ఇంటి వద్దఅతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రభాకర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీఅన్ని విధాలుగా ఆదుకుంటుందనిఅధైర్య పడవద్దు అని మనోధైర్యంతో ముందుకు వెళ్లాలనివారి కుటుంబానికి భరోసా కల్పించారు. అంతకుమునుపు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్లయాదవ రెడ్డి ప్రభాకర్ గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల జగన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల నాయకులు,డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఏనుగు వాహనంపై మచ్చర్లయ్య గట్టుకు బయలుదేరిన మత్స్య గిరీషుడు



శాయంపేట, మే 12, మేజర్ న్యూస్ సూర్య : మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాకతీయుల కాలం నాటి మత్స్యగిరి స్వామి దేవాలయంలో కొలువుదీరిన మత్స్యగిరీష్యుడు సోమవారం ఏనుగు వాహనంపై స్వయంబుగా వెలిసినటువంటి మత్స్యగిరి స్వామి గట్టుకు ఊరేగింపుగా బయలుదేరాడు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ఊరేగింపుగా పురవీధుల గుండా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, జిల్లా ప్రతాప్ సేనా రెడ్డి, చేనేత సహకార సంఘ చైర్మన్ మామిడి శంకర్ లింగం, వనం దేవరాజు, నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు భాష సేవ పురస్కారం పొందిన ఇమ్మడి



తొర్రూర్ మే 12 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ డివిజన్ కు చెందిన పలు పురస్కారాల అవార్డుల గ్రహీత తెలంగాణ ప్రభుత్వ మండల ఉత్తమ సాహిత్య వేత్త ఇమ్మడి రాంబాబు తెలుగు భాష సేవ పురస్కారం అందుకున్నారు శ్రీశ్రీ కళావేదిక సి ఈ వో కత్తి మండ ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహిత్య సంబరాలు ఏలూరు నగరపాలక సంస్థ కేంద్రంలో జరిగాయి. తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం , కళలు రంగాలలో గత 14 సంవత్సరాలుగా నెల నెల మొబైల్ తెలుగు రాష్ట్రాల్లో నిరంతర సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత్య సంస్థగా పేరు ఉందనీ ,సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తూ గుర్తింపు పొంది మొదటి స్థానంలో నిలిచిందని ఇప్పటికే 32 ప్రపంచ రికార్డులను సాధించిందని కళా సాహిత్య రంగంలోని అభిలాష పరుల్ని ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నాన్ స్టాప్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆదివారం ఏలూరు పట్టణంలో 48 గంటలపాటు పలు రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలను అందజేస్తున్నదన్నారు . శ్రీ శ్రీ కళావేదిక మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా తొర్రూర్ డివిజన్లో నిర్వహిస్తున్న పలు సాహిత్య కార్యక్రమాలను గుర్తించి తనకు తెలుగు భాష సేవ పురస్కారాన్ని గిడుగు రామ్మూర్తి పంతులు జ్ఞాపకంగా శ్రీ శ్రీ కళావేదిక సీఈవో కత్తి మండ ప్రతాప్ ఏలూరు బిజెపి నాయకురాలు హారిక లు అందజేశారని తెలిపారు. ఈ వేదిక ద్వారా . తనకు పురస్కారం అందజేసి ప్రోత్సహిస్తున్నందుకు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావురి సాంబశివరావు శర్మ, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్, జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి చిట్టెం లలితతో ఏలూరు శ్రీశ్రీ కళావేదిక బాధ్యులు పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 600 మంది కవులు కళాకారులు పాల్గొన్నారు.

## డిగ్రీ దోస్త్ అడ్మిషన్లను సద్వినియోగ పరుచుకోవాలి

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు**



తొర్రూర్ మే 12 మేజర్ న్యూస్ (సూర్య): డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం కొనసాగుతున్న దోస్తు విధానాన్ని సద్వినియోగపరుచుకోవాలని తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన సమావేశంలో దోస్త్ అడ్మిషన్ వివరాలను ఆయన వెల్లడించారు. మూడు విడుదలలో డిగ్రీ అడ్మిషన్లు కొనసాగుతాయని ప్రస్తుతము మొదటి విడత అడ్మిషన్ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఈనెల 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ పొందే విద్యార్థులకు కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో ఏమైనా సమస్యలు ఏర్పడితే నివృత్తి చేయడానికి కళాశాలలో హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్లు 90597 62412, 98485 29152 సంప్రదించాలన్నారు.

# పెండింగ్ ఉండొద్దు





### వినతుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ప్రభుత్వ పథకాల అమలులో మండల స్పెషల్ అధికారుల నిరంతర పర్యవేక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 12, మేజర్ న్యూస్ సూర్య: వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పెండింగ్ ఉంచవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజల సమస్య ల పైన వినతులను స్వీకరించారు అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్



లేకుండా చూడాలన్నారు .తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు .అనంతరం వివిధ శాఖల కు చెందిన అధికారులతో అలాగే జూమ్ మీటింగ్ ద్వారా తహసీల్దార్ లతో కలెక్టర్ పలు అంశాల మీద రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు నిరుపేదలకి అందడం కోసం మండల స్పెషల్ అధికారుల పర్యవేక్షణ చాలా కీలకమన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని, అలాగే ఇప్పటివరకు వెరిఫికేషన్ పూర్తి చేసిన వాటిని ఆన్లైన్ లో త్వరగా నమోదు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు .రాజీవ్ యువ వికాస పథకం కి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా జరుగుతున్న సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ ను పూర్తి చేసి ఫైనల్ లిస్ట్ ని సంక్షేమ శాఖ అధికారులు త్వరగా సమర్పించాలన్నారు .ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో జనగామ జిల్లా మొదటి స్థానం లో ఉందని ఇదే స్థానం కొనసాగాలి అంటే మరో 15 రోజులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు అవ్వాలని, ఆ వివరాలను ఒపీఎంఎస్ లో నమోదు కావాలని, రవాణా కి సంబందించిన ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మండల అధికారులు, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే వేసవి కాలం ముగిసే వరకు తాగు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తం గా ఉంటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కి సంబందించి త్వరగా పనులను ఫైనల్ చేయాలనీ, పేమెంట్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. జిల్లా లోని వివిధ పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని మండల స్పెషల్ అధికారులు అట్టి క్యాంపు లను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కలెక్టరెట్ గురించి మాట్లాడుతూ ప్రతీ ఫ్లోర్ లో సానిటేషన్ నిర్వహణ పక్కాగా ఉండాలని ప్రతీ కార్యాలయం లో సిబ్బంది సమయానికి అటెండెన్స్ కరెక్ట్ గా ఉండేలా అన్ని శాఖల అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఆకస్మిక తనిఖీలు మళ్ళీ ఉంటాయని ఆ సమయంలో ఎలాంటి తేడా అయిన గమనిస్తే చర్యలు తప్పవన్నారు . గ్రీవెన్స్ లో 47 వినతులు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీ ఓ , వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు



## పరిశోధనల తోటల పరిశీలన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధనల నిమిత్తం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, హార్టికల్చర్ విశ్వవద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, డీన్ డాక్టర్ చీనానాయక్, సంబంధిత శాస్త్రవేత్తలతో పరిశోధనల తోటలను సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్ మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధనలకు అనువైన ప్రదేశం మల్యాల గ్రామం అని, ఇక్కడ అధికంగా మామిడి, జామ, సపోటా, వాక్కాయ , పనస, తదితర ఉద్యాన పంటల పై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. అలాగే ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ద్వారా వరంగల్ చపాటా మిరపకాయకు భౌగోళిక సూచిక (జి ఐ) ట్యాగ్ వచ్చింది. ఇది తెలంగాణలో 18వ ఉత్పత్తిగా జి ఐ గుర్తింపు పొందినది. స్థానికంగా దీనిని 'టొమాటో మిరపకాయ' అని కూడా అంటారు. ఈ సందర్భంగా కలెక్టర్ హార్టికల్చర్ యునివర్సిటీ పరిశోధనలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్రీ జినుగు మరియన్న, శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, ప్రశాంత్, వేంకట లక్ష్మి, పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

### ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 12, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు.





ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మర్రి రక్షితను అభినందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, మే 12(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మర్రి రక్షిత ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలను 562 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా సోమవారం మర్రి రక్షితను కొడకండ్ల మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అభినందించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వి ని రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్ట పడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థులపై తమ తల్లిదండ్రులు గురువులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు యువత సన్మార్గంలో నడిచి భావితరాలకు ఆదర్శంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,డిసిఇబి కార్యదర్శి గారే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### భూమాత రైతు సంక్షేమ సంఘం

### జిల్లా జాయింట్ సెక్రెటరీ వంచ భగవాన్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్ (చి ల్పూర్), మే12,మేజర్ న్యూస్ (సూర్య): భూమాత రైతు సంక్షేమ సంఘం జన గామ జిల్లా జాయింట్ సెక్రె టరీగా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెంది న వంచ భగవాన్ రెడ్డి నియమితుల య్యారు. ఈ సందర్భంగా సోమవారం భగవాన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని తీర్చడానికి తాను కృషి చేస్తానని తెలిపారు.తనను గుర్తించి తనకు ఈ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ కు జిల్లా అధ్యక్షుడు చెవుల యాదగిరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి భగవాన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి

కాటారం, మే 12 , మేజర్ సూర్య న్యూస్: కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని కాటారంకు చెందిన దాడిచెర్ల అశోక్ కు చెందిన ఎద్దు



విద్యుత్ఘాతంతో మృతి చెందింది. రైతు అశోక్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నేపద్యంలో అతని ఎద్దు సోమవారం ఉదయం విద్యుత్ షాక్ తో మరణించింది. విషయం తెలుసుకొని విద్యుత్ శాఖ అధికారులు, వెటర్నరీ డాక్టర్ చనిపోయిన ఎద్దు ను పరిశీలించారు. చనిపోయిన ఎద్దు విలువ సుమారు 45 వేల రూపాయలు ఉంటుందని యజమాని అశోక్ అన్నారు.. ప్రభుత్వం, సంబంధించిన ఉన్నతాధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.

# మూడోసారి జాతరకు వచ్చా



### మంత్రి సీతక్క సహకారంతో

### నాంచారమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### నాంచారమ్మకు ప్రత్యేక పూజలు

వెంకటాపూర్(రామప్ప)మే 12 మేజర్ న్యూస్ సూర్య: మొదటిసారి ఎన్నికలకు ముందు నాంచారమ్మ జాతరకు వచ్చానని, నాంచారమ్మ ఆశీస్సులతో గెలిచాక రెండోసారి వచ్చానని, వరుసగా మూడో ఏడాది నాంచారమ్మను దర్శించుకుంటున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని రామాంజాపూర్ నాంచారమ్మ జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం సత్యనారాయణరావు మాట్లాడారు. నాంచారమ్మ తల్లి ఎరుకల జాతికే కాకుండా యావత్తు ప్రజలందరికి కూడా ఆశీస్సులు అందిస్తుందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కఈరోజు తనతో ఫోన్లో మాట్లాడారని, అదిలాబాదులో అంబేద్కర్ స్టాచ్యూ , ప్రభుత్వ కార్యక్రమాలు ఉండడంతో రాలేకపోయారని, రోడ్డు, దేవాలయం అభివృద్ధి చేద్దాం మీరు తప్పకుండా పోయి రావాలని నాతో మాట్లాడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పురాతనమైనటువంటి దేవాలయాలకు ఊతమిచ్చే విధంగా



పనిచేస్తుందన్నారు. నాంచారమ్మ దేవాలయం అభివృద్ధి చేసేటువంటి శక్తిని ఇంకా మాకు ఇవ్వాలని, అదేవిధంగా నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలు కూడా సుఖ సంతోషాలతో ఉండే విధంగా తల్లి ఆశీస్సులు ఉండాలని నేను మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం భూపాలపల్లి నాయకుడు కేతిరి సుభాష్ , ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి నాయకులు పల్లకొండ భాస్కర్, బైరెడ్డి భగవాన్ రెడ్డి, బుర్ర సమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ కు ఘనంగా సన్మానం

టేకుమట్ల మే 12 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకమట్ల మండలం కేంద్రంలో నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ ను,జిల్లా కౌన్సిల్ నెంబర్ నామసాని రమేష్ ను బిజెపి మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది అనంతరం టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయడానికి అందరు సహకారంతో కష్టపడి పనిచేస్తానని అందరు సహకారం నామీద ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య బూత్ అధ్యక్షులు శ్రీపతి శివ మండల నాయకులు దూస రాజయ్య మల్లేష్ అజయ్ సతీష్ మధు మహేందర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా నాంచారమ్మ జాతర

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**వేదమంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ట**

**మొక్కలు చెల్లించుకున్న**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

వెంకటాపూర్(రామప్ప)మే 12 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఏడాది వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం లక్ష్మీదేవి పేట గ్రామం నుంచి ఆచారం





ప్రకారం కోలాట బృందాలు, డప్పు చప్పుల్ల మధ్య బోనాలు తీసుకువచ్చారు. రామానుజాపూర్ గ్రామంలో గ్రామదేవతలకు మొక్కులు చెల్లించిన అనంతరం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో నాంచారమ్మ జాతర వద్దకు శివసత్తుల పూనకాలు, భక్తుల కోలాహలం తో తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట చేశారు. కార్యక్రమానికి తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. నాంచారమ్మ వేషధారణలతో ఉన్న మహిళలు కవితకు ఎరుక (సోది) చెప్పారు. నాలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ఎరుకల కులస్తులతో పాటు గ్రామాల ప్రజలు నాంచారమ్మను దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నాంచారమ్మను దర్శించుకున్నారు. నాంచారమ్మ దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం చేసిన మానుపాటి సామమూర్తి, బిజిలి రామయ్యలు,భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో భక్తులు ,ఎరుకల సంఘం నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి పూజలు

**మహా అన్నదానం సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**భారీగా తరలి వచ్చిన హనుమాన్ మాల ధారణ భక్తులు**

గణపురం మే 12 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో వైశాఖమాస వ్యాస మాస పౌర్ణమి సోమవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక





పూజలు సత్యనారాయణ వ్రతం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా దుగ్యాల ఆగమరావు అమృతమ్మ దుగ్యాల నారాయణరావు స్వరూప దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ భక్తులు భజనలు నిర్వహించారు.



అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల్లో దివంగత రంగు చంద్రశేఖరం కుటుంబ సభ్యులు రంగు స్వరూప సత్యనారాయణ, రంగు శివశంకర్ లావణ్య రంగు శైలజ విశ్వేశ్వర్ గుమ్మడవెల్లి రవిశంకర్ ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల పనులపై పురోగతి ఏది ?

### ఉద్యమం సమయంలో పుష్కరాలను ఘనంగా జరుపుకున్నం

### పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మహాదేవపూర్ మే 12 మేజర్ న్యూస్ సూర్య : పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానాలకు వచ్చే సామాన్యులకు కనీసం సౌకర్యాలు కల్పించకపోవడంలో ప్రభుత్వం విఫలమైందని, పుష్కరాల పనులపై పురోగతి ఏది అని మంథని మాజీ ఎమ్మెల్యే, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మధూకర్ ఆసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 15 నుంచి కాళేశ్వరంలోని గోదావరినదిలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా పుష్కరాల పనులు నామమాత్రంగానే జరిగాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు.సరస్వతీ పుష్కరాలు గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని రాజమండ్రిలో మాత్రమే జరిగేవని, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ డిమాండ్ మేరకు కాలేశ్వరంలోని గోదావరినదిలో పుష్కరాలు జరుపుకునే అవకావం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. 2013లో సరస్వతీ పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతీ పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. పుష్కరాల నిర్వహణపై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది సెప్టెంబర్లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించగా మంథని ఎమ్మెల్యే ఈ ఏడాది జనవరిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారని, పలుమార్లు రివ్యూ మీటింగ్లు నిర్వహించినా పనులు పూర్తికాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పుష్కరాలకు లక్షలాది మంది తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్నానాలు చేసేందుకు వసతులు లేవని, టాయిలెట్లు, అపరకర్మ మండపం పూర్తి చేయలేదన్నారు. కేవలం వీఐపీలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతిస్తరా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. సాక్ష్యాత్తు సరస్వతీ అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అక్కడ మాత్రం వీఐపీలకు సకల సౌకర్యాలు కల్పించారని ఆయన ఎద్దేవా చేశారు. వీఐపీలకు అంగరంగ వైభవంగా గుడారాలు ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి వస్తుండ్లని హెలీప్యాడ్ను పూర్తి చేశారని. పుష్కర పనులను ఎలాంటి నైపుణ్యం లేనివాళ్లకు అప్పగించారని, అధికారులు క్వాలిటీ చెక్ చేయడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులు, ఏర్పాట్లను చూస్తే ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు.సరస్వతీ పుష్కరాల్లో జరుగిన పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెండర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాల్లో సామాన్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో తాము బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఈ సందర్బంగా ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు వెన్నపురెడ్డి స్వప్న , పలిమేల మండల అధ్యక్షుడు తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, సీనియర్ నాయకుడు శ్రీపతిబాపు, పట్టణ అధ్యక్షుడు కురతోట రాకేష్ , నాయకులు వెన్నంపల్లి మహేష్, మోహన్ రెడ్డి, పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





## నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం




రేగొండ, మే 12, మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలో నేడు(మంగళవారం) రేగొండ,కొత్తపల్లిగోరి మండలాలకాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.. నేడు (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటలకు రేగొండ మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కీలక నేతలైన జిల్లా కో ఆర్డినేటర్లు ఇనగాల వెంకట్రాం రెడ్డి, లింగోజి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి హాజరుకానున్నరని తెలిపారు. కావున ఉమ్మడి మండలానికి చెందిన అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ కన్వీనర్లు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు అలాగే అన్ని విభాగాల మండల అధ్యక్షులు ,జిల్లా, మండల నాయకులు, గ్రామాల ఇన్చార్జిలు, వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నర్సయ్య కోరారు.

## ఘనంగా లక్ష్మినర్సింస్వామి కళ్యాణం..

### పూజారి తిరువాయిముడి లక్ష్మినర్సయ్య వంశస్థులు

తాడ్వాయిమే 12మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బంజర ఎల్లాపూర్ లక్ష్మినర్సింహస్వామి కళ్యాణం ఎంతోకమనీయంగా జరిగింది. మూడురోజుల పాటుజరిగె ఈ ఉత్సవాలు సోమవారం దేవుడి పెల్లితొ ప్రారంభమయ్యాయి. ఈరోజు రాత్రికి గ్రామంలొ దొంగల దోపుడు ,మూడొరోజు వసంతోత్సవం ఉంటుంది.బంజర ఎల్లాపురం సమీపంలోని నర్సింహుల గుట్టపై అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఎండతీవ్రత బాగా ఉన్నప్పటికి గంగారం,ఇమ్మడిగూడెం ,తాడ్వాయి, నర్సాపురం గ్రామాల ప్రజలు తరలివెల్లారు.గంగారం నుంచి భాజాభజంత్రిలతొ కదిలివెల్లారు. లక్ష్మినర్సింహస్వామి పెల్లికి నర్సింహుల గుట్టను అంగరంగ వైభవంగా అలంకరించారు.స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను తీసుకుని ముస్తాబుచేశారు. గంగారం గ్రామం నుంచి తరలివెల్లిన పెల్లింటివాల్లు నర్సింహస్వామితొ చెంచు లక్ష్మి, ,ఆదిలక్ష్మిలను కళ్యాణ పరిణయం ఆడుతారు. మద్యహ్నం స్వామివారికి కళ్యాణం అంగరంగ వైభంగా జరిగంది.అనంతరం మహ ఉత్సవాలు రెండురోజుల పాటునిర్వహించెదరు. గౌరబొయిన నరయ్య కుటుంబం స్వామివారి కల్యాణం పెద్దగా నిలబడ్డారు. మహిళలు, పెద్దలు,పిల్లలు



పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నియమించి

# మెరుగైన వైద్య సేవలు అందిస్తాం



### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తా

### ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, మే 12 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యుల సిబ్బంది పోస్టులను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు కోరారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందు తున్న రోగులను పరామర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులను దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానన్నారు. పేద ప్రజల వైద్య సేవల కోసం ఆసుపత్రిలో వెంటిలేటర్, ఆల్ట్రా సౌండ్ మెషిన్, బయో కెమిస్ట్రీ ల్యాబ్ పరికరాలు, డెంటల్ ఎక్స్రే, పోర్టబుల్ ఎక్స్ రే, వైద్యుల క్వార్టర్ మరమ్మతులు సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి వెనకాల ఉన్న చిన్న పిల్లల విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైద్యులు విక్రమ్, వివేక్, జగన్నాథ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మూల శంకర్ గౌడ్, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర లక్ష్మణ్, ఆసుపత్రి హెడ్ నర్సులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ధర్మాపురం గ్రామ రైతుల పంటలకు గోదావరి జిల్లాలు అందిస్తా

### మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘ న్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ రూరల్, మే 12, మేజర్ న్యూస్ సూర్య: వచ్చే వర్షాకాలంలోగ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులు పూర్తి చేసి ధర్మాపురం గ్రామ రైతుల పంటలకు గోదావరి జలాలు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం ధర్మాపురం గ్రామంలో 60లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని అన్నారు. ఇప్పటికే ధర్మాపురం గ్రామానికి 25ఇల్లు మంజూరు చేసానని, త్వరలోనే మరో 25ఇల్లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఎత్తిపోతల పథకం ద్వారా నష్కల్ నుండి వంగాలపల్లి వరకు పైప్ లైన్ పనులను పూర్తి చేసి వచ్చే వర్షాకాలం వరకు పంట పొలాలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే పైప్ లైన్ ఏర్పాటుకు రైతులు సహకరించాలని కోరారు. పైప్ లైన్ వల్ల వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం కలగదని అన్నారు. గ్రామానికి సాగు నీరు రావాలంటే పైప్ లైన్ పూర్తి కావాలని తెలిపారు. గ్రామ ప్రయోజనాలకు గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు. ఈ రోజు 60లక్షల రూపాయల సిసి రోడ్లను ప్రారంభించుకున్నాం త్వరలోనే మరో 25 లక్షల సిసి రోడ్లు మంజూరు ఇస్తానని వెల్లడించారు. ఇప్పటికే గ్రామంలో ముదిరాజ్, యాదవ కమ్యూనిటీ భవనాలకు మంజూరు ఇచ్చానని వాటి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్, బోర్ వెల్, స్నానపు గదులను మంజూరు చేస్తానని వెల్లడించారు. గ్రామంలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 15 రోజులలో మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడివో, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

వర్ధన్నపేట మే 12 మేజర్ న్యూస్ సూర్య : అనారోగ్యంతో సోమవారం మృతి చెందిన ముత్యాల మహేష్ పార్థివ దేహానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి సతీష్ బాధిత కుటుంబానికి రూ. 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ముత్యాల మహేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడని అనారోగ్యంతో మృతి చెందడం విచారకరమన్నారు. మహేష్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆదుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గజ్జల సదయ్య , ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఉపసర్పంచ్ ఎండి అక్బర్ పార్టీ మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్, ఎండి రషీర్, తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ నాయక్ కు సన్మానం..



కేసముద్రం, మే 12, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండలో సోమవారం జరిగిన శ్రీరామ్ జీవిత భీమా కంపెనీ డి ఓ ల సమా వేశంలో మార్చి నెల మహబూబాబాద్ బ్రాంచ్, వరంగల్ డివిజన్ లో టాప్ వన్ సేల్స్ ఆఫీసర్ గా ఉన్న జాటోత్ హరీష్ నాయక్ ను వరంగల్ జోన్ డీజీఎం సతీష్ చేతుల మీదగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజనల్ మేనేజర్ వినయ్,మహబూబాబాద్ మేనేజర్ శరత్, నర్సంపేట మేనేజర్ శివ లాల్, తొర్రూర్ మేనేజర్ సాయికుమార్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డి ఓ, టీపీసీసీ సభ్యులు సభ్యులు గుగులోత్ దస్రునాయక్, వీరబోయిన సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ల పొదల్లో భారీగా గంజాయి సంచులు.. స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు..



మహబూబాబాద్ టౌన్, మే12, మేజర్ న్యూస్(సూర్య):వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు మరియు డిపి ఈ ఓ- మహబూబాబాద్ కిరణ్ గార్ల ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, కురవి గేట్ ప్రాంతాలలో ఎండు గంజాయి రైళ్ళ ద్వారా సరఫరా చేయు చున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు విస్తృత సోదాలు నిర్వహించగా, కురవి గేట్ రైల్వే ట్రాక్ సమీపంలో ని చెట్ల పొదలమాటున (02) తెల్లటి ప్లాస్టిక్ సంచులలో (60) కిలోల ఎండు గంజాయి గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. నేరస్థలంలో ముద్దాయిలు ఎవరిని కనుగొనలేదు, కేసు విచారణలో కలదు. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిటిఎఫ్ - మహబూబాబాద్ సంయుక్తంగా ఇట్టి సోదాలు నిర్వహించడం జరిగిందిఇట్టి సోదాలలో ఎక్సైజ్ సీఐ లు చిరంజీవి, నాగేశ్వర్ రావు.నీరజ మరియు ఎస్సై లు చంద్రశేఖర్. అశోక్..కిరీటి.మరియు హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాస్,మధు కానిస్టేబుళ్లు రాజు,శ్రీను,శేఖర్, ఇబ్రహీం, భవాని, నర్సింహా రావు, రవి సుమన్ పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిందే

**ఇంకా ఎన్నాళ్లు అక్రమ కేసులు**

**ఉక్కు పరిశ్రమ ప్రారంభించేంత వరకు కేంద్రంపై పోరాటం ఆగదు**

**కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి**

**ఉక్కు పరిశ్రమ ఉద్యమ కేసులో కోర్టుకు హాజరైన నేతలు**




మహబూబాబాద్ మే 12 మేజర్ న్యూస్(సూర్య) బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపనకు నాడు జరిగిన ఉద్యమం కేసులో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కాంగ్రెస్ నాయకుడు రామరాజు శంతన్, గుంజే హనుమంతు మిరియాల మల్లికార్జున్ లు సోమవారం కోర్టుకు హాజరైయ్యారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2014 విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించలేదు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారని విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వలన మానుకోట జిల్లా నిరుద్యోగులు సుమారు పదివేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు. విభజన హక్కులను రాబట్టడంలో రాష్ట్ర బిజెపి నేతలు విఫలమయ్యారన్నారు.నాటి ఉద్యమంలో భాగంగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు. వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# దేశం కోసంమురళి నాయక్ చేసినసేవ మరువలేనిది



**డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్**

**ప్రపంచ శాంతి కోసం యుద్ధాన్ని నిలిపివేసిన మహనీయులుఇందిరాగాంధీ.....**

నెల్లికుదురు మే 12 మేజర్ న్యూస్(సూర్య) దేశం కోసంఅనేక సేవలు అందించి పాకిస్తాన్ కాల్పుల్లోమృతి చెందిన బి ఎస్ ఎఫ్ జవాన్ మురళి నాయక్ అనిడిసిసి ఉపాధ్యక్షులు గూగుల్ బాలాజీ నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోఆపరేషన్ సింధూర్ ఘటనలో 7పాకిస్తాన్ జరిపిన దాడులలో వీరమరణం పొందినమురళి నాయక్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూమనదేశంలోని ప్రతి విషయం ముందు పాకిస్తాన్ అతి చిన్నదని,మనం ఆదేశాన్ని ఆక్రమించవచ్చని తెలిసిన ప్రపంచ శాంతి కోసంయుద్ధాన్ని నిలిపివేసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అనిఅన్నారు.ఆ రోజులలో ఆమె విధివిధానాలకుఆలోచనలకు ఎల్లప్పుడు మోకరిల్లుతూనే ఉంటామని,దేశం పట్ల,ప్రజల పట్ల ఉన్న ప్రేమానురాగాలకు, ఆలోచనలకు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు.యుద్ధంలో ప్రాణాలర్పించినఅమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ,మీరు దేశం కోసంచేసిన సేవ మరువలేనివని,మీ ప్రాణ త్యాగం వృధా కాదని అన్నారు.మీ ధైర్య సాహసాల గురించిభవిష్యత్ తరాలుగర్వంగా చెప్పుకుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట్ల మౌనేందర్,నాలమాస శ్రీనివాస్, జిలకర యాలాద్రి,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్,శ్రీను,సురేష్, మంగీలాల్,వినోద్, రమేష్,కమ్లి, రాజేందర్, బిక్షం,నరేష్,వెంకన్న,శ్రీరామ్, శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో కిషన్ మృతి చెందడం తీవ్ర విచారకరం



**ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి**

పెద్దవంగర, మే 12, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామం రామోజీ తండాకు చెందిన గుగులోత్ కిషన్ అనే రైతు వడదెబ్బ తగిలి మృతి చెందగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి కిషన్ మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని అందించారు వడదెబ్బతో రైతు కొనుగోలు కేంద్రంలో మృతి చెందడం తీవ్ర విచారకరమైన విషయం అని, పెరిగిన ఎండల దృష్ట్యా ప్రతి రైతు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల ఇంటి పై దాడి కాంగ్రెస్ పెరికిపందచర్య.

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్



పాలకుర్తి మే 12 మేజర్ న్యూస్ (సూర్య) భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పలేని నీతిమాలిన ,సిగ్గుమాలిన రాజకీయాలు చేసే కాంగ్రెస్ పార్టీ రౌడీలను, గుండాలను ప్రోత్సహిస్తూ బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల రాజేందర్ ఎదుగుదలను ఓర్వలేక వారిపై,ఆయన ఇంటి పై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్టింగ్ స్థానమైన మల్కాజ్గిరి ని కైవసం చేసుకున్న దమ్మున్న నాయకుడు ఈటెల రాజేందర్ గారు అని , బీసీ సామాజిక వర్గం నాయకుల ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది జగ్గా రెడ్డి లాంటి నాయకులు ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడుతున్నారని బీసీలంతా ఏకమైతే జరిగే పరిణామం ఎలా ఉంటుందో ఆ నాయకులకు తెలుస్తుందని,మరొకసారి భౌతిక దాడులకు దిగితే ఒక్కొక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త వేయిమంది కాంగ్రెస్ కార్యకర్తలకు సమానమని ,భాజపా కార్యకర్తలు దాడులు మొదలు పెడితే కాంగ్రెస్లో ఒక్క నాయకుడు కూడా మిగలరని అన్నారు .ఇప్పటికైనా రాజకీయ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అధికార పార్టీ నేతలు భౌతిక దాడులకు దిగడం సరికాదని ,అధికార పార్టీ నేతలు అర్థం చేసుకొని మెదిల్తే మంచిదని , జగ్గారెడ్డి నోరును అదుపులో పెట్టుకోకపోతే పరిణామాలు వేరేలా ఉంటాయని అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆందోళన

### తహసీల్దార్ ఎర్రయ్య హామీతో ఆందోళన విరమణ



కేసముద్రం, మే 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, తాళ్ళపూసపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న సోమవారం సందర్శించి రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం రైతులు ధాన్యం విక్రయానికి తెచ్చారని,కొంతమంది రైతులకు బస్తాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని,మరి కొంతమంది రైతుల ధాన్యం బస్తాలలో నింపి తూకం వేసినప్పటికీ గోదాములకు తరలించడానికి లారీలు రాకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడు తున్నారని, మిగిలిన రైతులకు బస్తాలు ఇచ్చి త్వరగా తూకం వేయించి, ధాన్యాన్ని గోదాములకు తరలించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కేసముద్రం మండల తహసిల్దార్ ఎర్రయ్యకు సమాచారం అందించగా స్పందించిన తహసిల్దార్ లారీలు పంపిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించినట్లు వెంకన్న తెలిపారు. ఈ కార్య క్రమంలో తులసి మొగ్గ శేఖర్, రైతులు పున్నేపూర్తి ఐలయ్య,వల్లాల అంజయ్య,దొంతర బోయిన రమేష్,కాలే శ్రీనివాస్, వాలేరు కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచి నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



## జనగామ డిపిఓ స్వరూప రాణి

పాలకుర్తి మే 12 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి కొడకండ్ల మండలలోని అన్ని గ్రామాల్లో వేసవిలో మంచినీటి సరఫరా పై పలు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సరఫరా పై పలు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ రికార్డులు నిర్వహించాలని, గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్తను సేకరించాలని, గ్రామాల్లో ఇంకుడు గుంతలు మరియు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఎంపీడీవో రాములు,ఎంపీవో రవీందర్, కొడకండ్ల ఎంపీవో ఇంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంతి, ఈజీఎస్ ఏఈఓ మంజుల మరియు పంచాయితీ కార్యదర్శులు,అధికారులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా వైశాఖ పౌర్ణమి రథోత్సవం



పాలకుర్తి మే 12 మేజర్ న్యూస్ (సూర్య) వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ అధికారులు సోమవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకుల మంత్రోత్సవాల నడుమ ఉదయం 5 గంటల ప్రాంతంలో ఉత్సవ గ్రహమూర్తులను రథముపై ఏర్పాటు చేసి రంగురంగుల పూలతో అలంకరించారు. అనంతరం వాహన సేవకులు (పద్మశాలి కులస్తులు) రథోత్సవాన్ని తీసుకుని ఆలయం నుండి గుడివాడ చౌరస్తా మీదుగా బొడ్రాయి, రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఆలయ వరకు రథయాత్ర కొనసాగింది.

ఈ సందర్భంగా భక్తులు స్వామివార్లకు మంగళ హారతులు కొబ్బరికాయలు కొట్టి వారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, ఆలయ సిబ్బంది బెల్లి యాకయ్య, గూడూరు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



పరకాల రూరల్ మే 12 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం మలక పేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో మాలాధారణ ధరించిన భక్తులకు సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. మలకపేట భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంబిరు మహేందర్ . ఆలయ ప్రధానార్చకులు కాటూరి జగన్నాధాచార్యులు.

మలకపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి. కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి రవి . టెంపుల్ ధర్మకర్తలు నీట్టే బాలరాజు దొమ్మటి శంకరయ్య అల్లం శ్రీరామ్,మంద నాగరాజు,దుప్పటి సాంబశివుడు, మంద టునిట్ ,ఆంజనేయ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కరోనా సమయంలో నర్సింగ్ ఆఫీసర్ ల పాత్ర గొప్పది







**- కనిపించే దేవుళ్ళు డాక్టర్ లు అయితే కాపాడే దేవతలు నర్స్ లు**

**- కలిసికట్టుగా ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుదాం**

**- సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్**

కమలాపూర్ మే 12 మేజర్ న్యూస్ సూర్య :- ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. సోమవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్స్ ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1820 న జన్మించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ క్రిమియన్ యుద్ధంలో గాయపడిన సైనికులకు నర్స్ గా సేవలను అందించి ప్రపంచానికి వేగువ చక్కగా వెలుగొందిందని పేర్కొన్నారు. నర్సింగ్ సంస్కరణలలో ఆమె చేసిన కృషికి గుర్తుగానే ప్రతి సంవత్సరం ఈ అంతర్జాతీయ నర్సింగ్ వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో వైద్యులతో పాటు నర్సింగ్ ఆఫీసర్ల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడిన మాతృమూర్తులు నర్సింగ్ ఆఫీసర్ లు అని అన్నారు. రోగులు ఆసుపత్రి వచ్చిన దగ్గర నుండి డిస్చార్జ్ అయి ఇంటికి వెళ్ళే వరకు కన్న కూతురు పాత్ర పోషిస్తారని తెలిపారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్క నర్సింగ్ ఆఫీసర్ ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. గత ఫీవర్ సీజన్ లో రోగులకు మీరు అందించిన సేవ వర్ణించలేనిదని అన్నారు. కలిసికట్టుగా ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజిత,డాక్టర్ వరుణ్ మాధవ్ నర్సింగ్ ఆఫీసర్ లు శాంత, స్వప్న,సరిత, సుమన్,షీభా, పరమేశ్వరి, అనిత కుమారి, అనిత,కల్యాణి,అనుష,సునీత ఫార్మసిస్ట్ శుశ్రీత, ఆరోగ్య మిత్ర రవీందర్, డీఈవో సురేందర్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ మే 12 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన పల్లెర్ల రాజేశ్వరి కీ.శే.రాజనర్సయ్య దంపతుల కుమారుడు అనిల్ - చందన ల వివాహ విందు మహోత్సవ వేడుకలలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని అనిల్ దంపతులను ఆశీర్వదించి చిరుకానుక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి. పరకాల సింగల్ విండో చైర్మన్ గుండెబోయిన నాగయ్య. సీనియర్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్. చిట్టి రెడ్డి రత్నాకర్ రెడ్డి. మద్దెల బాబు. కొత్త రవీందర్ రెడ్డి .పల్లెర్ల సాగర్. బండారి చంద్రమౌళి. గడ్డం అశోక్. పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## హరిహర నామస్మరణతో క్షీరగిరి క్షేత్రంలో గిరిప్రదక్షిణ



పాలకుర్తి మే 12 మేజర్ న్యూస్ (సూర్య) హరిహరులు స్వయంభులుగా వెలిసిన క్షీరగిరి క్షేత్రమైన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని వేకువ జామున భక్తులు గిరిప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీర జవాన్లకు ఘన నివాళి



భీమదేవరపల్లి, మే 12(మేజర్ న్యూస్ సూర్య):ఆపరేషన్ సింధూర్ లో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో సోమవారం స్థానిక నాయకులు కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లను స్మరించుకోవాలన్నారు. ప్రజలు భారత సైనికులకు అండగా ఉండి మానసిక ధైర్యాన్ని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల సురేందర్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల అశోక్, శనిగరపు సదానందం, మాడుగుల రమేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో భారం తగ్గించేందుకు చర్యలు



**పాలకుర్తి లో కొత్త ట్రాన్స్ఫార్మర్ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి మే 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణంలో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నాలుగు ట్రాన్స్ఫార్మర్లను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో 25 కేడీటీర్ ను ఫైర్ స్టేషన్ సమీపంలో, 63 కె వీ ఏ ట్రాన్స్ఫార్మర్లను బైపాస్ రోడ్డులో, పట్టణంలోని %రాజ% కాలనీలో, మరియు కార్మెల్ స్కూల్ వద్ద ప్రారంభించారు. ఈ ట్రాన్స్ఫార్మర్లు ఆయా ప్రాంతాల్లో అధికంగా ఉండే లోడ్‌ను తగ్గించి, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు ఉపయోగపడనున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరుగుతుంది. ఫ్యాన్‌లు, ఫ్రిడ్జ్లు, ఏసీలు వంటి ఉపకరణాల వాడకం పెరిగిన నేపథ్యంలో పాత ట్రాన్స్ఫార్మర్లు భరించలేక కరెంటు తేడాలు రావడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో ఉంచుకుని మేము కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించాము. తద్వారా ఓవర్‌లోడ్ సమస్యలు తగ్గి, నిరవధిక విద్యుత్ సరఫరా అందేలా చూస్తాం, అని పేర్కొన్నారు.

తద్వారా ప్రజలకు తక్కువ వోల్టేజ్ సమస్యలు నివారించబడతాయని, విద్యార్థులు, విద్యుత్ ఆధారిత వ్యాపారాలు, మరియు ఇంటి వినియోగదారులందరికీ ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందని ఎమ్మెల్యే గారు వివరించారు. అలాగే, త్వరలో మరిన్ని ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు..ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాగుబోతు జగ్గారెడ్డి నోరు జాగ్రత్త






**- ఈటలను విమర్శిస్తే ఊరుకోం**

**- జగ్గా రెడ్డి తాగి ప్రెస్ మీట్ పెట్టిండు**

**- పదవుల కోసమే జగ్గారెడ్డి ఈటల పై అనుచిత వ్యాఖ్యలు**

**- వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి శ్రేణుల డిమాండ్**

కమలాపూర్ మే 12 మేజర్ న్యూస్ సూర్య :-

పదవి లేక మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సైకో లా ప్రవర్తిస్తున్నారని, పదవుల కోసమే సీఎం రేవంత్ రెడ్డి మెప్పు పొందడం కోసం ఈటల పై అనుచిత వ్యాఖ్యలు చేశారని కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మండిపడ్డారు. మాజీమంత్రి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కమలాపూర్ మండల కేంద్రంలో జగ్గారెడ్డి చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గారెడ్డి తాగిన మైకంలో ఇంటికి వెళ్లాల్సిన వాడు గాంధీభవన్ కి వెళ్లి ప్రెస్ మీట్ పెట్టాడని ఆరోపించారు. జగ్గారెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని వెంటనే ఆయనను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలని కాంగ్రెస్ పెద్దలను కోరారు. ఆయన ఎందుకు ప్రెస్ మీట్ పెట్టారో కాంగ్రెస్ పెద్దలకు కూడా అర్థం కావడం లేదన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా మంత్రిగా ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధిని, ఈటెలపై ప్రజలకు ఉన్న ప్రేమను ఎవరు చెరిపేయలేరని అన్నారు. ఈటల ఒక్క పిలుపు ఇస్తే తెలంగాణ ప్రజలు జగ్గారెడ్డి ని జనంలో లేకుండా చేస్తారని హెచ్చరించారు. కానీ ఈటల రాజేందర్ కార్యకర్తలకు నీచమైన రాజకీయాలను నేర్పించలేదని స్నేహపూర్వక రాజకీయాలు నేర్పించారు అని అన్నారు. పెదోళ్ల ప్రజాప్రతినిధి ఈటల అని అందుకే పార్లమెంటు ఎన్నికల్లో 4 లక్షల పై మెజార్టీతో మల్కాజిగిరి ప్రజలు గెలిపించుకున్నారని అన్నారు. ఆయన ఇంటి ముందు ఉదయం 6 గంటల నుండే వందల సంఖ్యలో వివిధ సమస్యలపై ఈటల ను కలవడానికి సామాన్య ప్రజలు,కార్యకర్తలు క్యూ కడతారని గుర్తు చేశారు. ఈటల ఇల్లు పెదోళ్ళ అడ్డ అని కొనియాడారు. ఆయన ఇంటికి వచ్చిన వారు ఎవరు ఆకలి తో బయటకు వెళ్లరు అని కడుపునిండా తిండి పెట్టి పంపే మంచి మనసున్న మారాజు ఈటల అని కొనియాడారు. పదవుల కోసం ఏనాడు ఈటల ఆరాట పడలేదని పదవులే ఆయనను వెతుక్కుంటూ వస్తాయన్నారు. గతంలో పదవుల కోసం జగ్గారెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి పై బూతు పురాణాలు గుర్తుకువస్తున్నాయన్నారు. ఇప్పటికైనా జగ్గారెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని సూచించారు. లేదంటే బీజేపీ శ్రేణుల,ఈటల అభిమానుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్, వలిగే సాంబరావు, ఇనుగాల రత్నాకర్, మౌటం రమేష్ బాబు, వరికోలు రాజేందర్, చెరిపెల్లి రతన్ కుమార్, బోయిని సుభాష్, జేరిపోతుల రమేష్, శనిగరపు సంపత్, ఒస్కుల రత్నం, ఆనందం, రావుల ఆకాష్, పోలోజు రాజేశం, గుర్రం సురేష్, మేడిపల్లి బిక్షపతి, పబ్బు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈపాస్ ద్వారానే రైతులకు ఎరువులు అందించాలి



**- సకాలంలో రైతులకు అన్ని అందించాలి**

**- జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల**

**- మరిపెడ డివిజన్ ఎరువులు,పురుగు మందు డీలర్లకు ఈపాస్ మిషన్ల అందజేత**

మరిపెడ,మే 12,మేజర్ న్యూస్(సూర్య):రైతులకు నాణ్యమైన ఎరువులు,పురుగు మందులు,విత్తనాలు అందించాలని,ఈపాస్ ద్వారానే ఎరువుల క్రయవిక్రయాలు జరగాలని జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల అన్నారు. సోమవారం ఆమె మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఇఫ్కో కంపెనీ తరపున ఉచితంగా మరిపెడ డివిజన్ ఎరువులు,పురుగు మందు డీలర్లకు అందించిన ఈ పోస్ యంత్రాలను ఏడిఏ విజయ్ చంద్రతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను అమ్మాలన్నారు.ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలని డీలర్లకు సూచించారు.విత్తన చట్టం, పురుగు మందుల చట్టం ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ చట్టం ద్వారా స్టాక్ రిజిస్టర్లను ప్రతి రోజు నమోదు చేయాలన్నారు.స్టాక్ చాట్ బోర్డు ఏర్పాటు చేసి ఉంచాలని డీలర్లకు సూచించారు.ఎంఆర్పి ధరలకే ఎరువులు,పురుగు మందులు విక్రయించాలన్నారు. రైతులకు తప్పకుండా రసీద్ ఇవ్వాలని,డీలర్లు అందరూ సరైన సమయంలో విత్తన పురుగు మందుల లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన ఎరువులను,పురుగు మందులను మాత్రమే ఇవ్వాలని,మిగతా నాసిరకం వాటితో పాటు జతపరిచి ఇవ్వకూడదన్నారు.ప్రభుత్వ అనుమతి లేని పురుగు మందులను రైతులకు అమ్మినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరికి ఎరువులు,పురుగు మందులు,విత్తన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో వీరాసింగ్,ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు,ఫర్టిలైజర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి,మరిపెడ జనరల్ సెక్రటరీ హరీష్,కోశాధికారి సురేందర్, జైంట్ సెక్రటరీ ప్రసాద్,ఉపాధ్యక్షుడు ఉప్పల కృష్ణ మూర్తి,వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు,కార్యవర్గం సభ్యులు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు మే 12, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని ఎన్.ఎస్.ఆర్. కన్వెన్షన్ లో జరుగుతున్న సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డా.పల్లెపాడు దామోదర్ కుమారుడు రేవంత్ జాషువా - ప్రియదర్శిని ఎస్తేర్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాంతాల కేశవరెడ్డి, బొల్లె బోయిన రవి యాదవ్ తోట కుమారస్వామి జాకీర్ అలీ నాగరాజు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి స్వామి దేవాలయానికి జనరేటర్ బహుకరణ.



శాయంపేట, మే 12, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన కీ "శే" మామిడి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మామిడి ప్రమోద్,త్రిశూల్, సాయి కృష్ణులు కలిసి 35 వేల రూపాయల విలువ కలిగిన జనరేటర్ ను సోమవారం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతికి అందజేసారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్య లు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో దాసరి వేణు, కల్పన, భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యువకుడు



భీమదేవరపల్లి, మే 12(మేజర్ న్యూస్ సూర్య):గంజాయి సేవిస్తున్న ఓ యువకుడిని ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రజ్వల్ (19) అనే యువకుడు గత సంవత్సరం నుంచి మత్తుకు బానిసై గంజాయి సేవిస్తున్నాడు. ఈ మేరకు ఆదివారం నమ్మదగిన సమాచారంతో ముల్కనూర్ పోలీసులు నరహరి తండ రోడ్డులో ప్రజ్వల్ గంజాయి సేవిస్తుండగా పట్టుకున్నారు. అతని వద్ద నుండి 50 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన పంజాల సిద్ధార్థ అనే వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు నిందితుడి విచారణలో తేలింది. సోమవారం నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## 18 ఏళ్ల తర్వాత కుటుంబం చెంతకు మహిళను అప్పగించిన కేరళ ఆకాశ పరివాల ఆశ్రమ బాధ్యులు



దేవరుప్పుల మే 12 మేజర్ న్యూస్ (సూర్య):18 ఏళ్ల క్రితం కుటుంబ కారణాలవల్ల ఇల్లు విడిచి వెళ్లిపోయిన మహిళను కేరళ రాష్ట్రానికి చెందిన ఆకాశ పరివాల ఆశ్రమ బాధ్యులు సోమవారం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చింత వెంకటమ్మ కూతురు ఇందిర కు 25 సంవత్సరాల క్రితం కన్నాయపల్లి గ్రామానికి చెందిన మంతపురి సోమయ్యతో వివాహం జరిగింది. ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. 18 సంవత్సరాల క్రితం కుటుంబ కారణాలవల్ల ఇల్లు విడిచి వెళ్లిపోగా కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదు. కొన్నాళ్లకు ఆమె భర్త, ఆ తర్వాత తన పెద్ద కుమారుడు వీరిద్దరూ వేరు వేరు అనారోగ్య కారణాలతో మరణించగా అప్పుడు కూడా రాలేదు. ఆమె ఉందో లేదో అన్న భ్రమలో ఉన్న కుటుంబ సభ్యులకు మే 4వ తేదీన వచ్చిన వీడియో ద్వారా ఆమె బ్రతికే ఉందన్న విషయాన్ని తెలిపిన మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాచుపల్లి యాకయ్య అతడు కేరళ రాష్ట్రంలోని ఆశ్రమాలలో అనాథలను తమ సొంత ఇళ్లకు చేర్చుతూ సేవ చేస్తూ ఉపాధి పొందుతుంటాడు. బాచుపల్లి యాకయ్య చేరువలో కేరళ ఆశ్రమ బాధ్యుల ద్వారా కన్నయాపల్లి లోని వారి కుటుంబ సభ్యులకు ఇందిరను అప్పగించారు. ఇంద్ర ఇంటికి చేరుకోగానే కుటుంబ సభ్యులు గ్రామస్తులు కంటతడిపెట్టి బోరున విలపించారు. కేరళ ఆకాశ పరివాల ఆశ్రమం బాధ్యులు బిందు సెబాష్టిన్ జాగ్రుత్ బాచుపల్లి యాకయ్య లకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కొత్తగూడ హనుమాన్ స్వాముల నూతన కమిటీ ఎన్నిక.

**అధ్యక్షులుగా కల్లూరి కృష్ణ చారి.**

**ప్రధాన కార్యదర్శిగా గోగు విజయ్ కుమార్.**





కొత్తగూడ మే 12 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలో ఉన్న హనుమాన్ స్వాములు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు గంగపురపు బిక్షపతి సమక్షంలో జరిగిన హనుమాన్ సేవా సమితి నూతన అధ్యక్షులుగా కల్లూరి కృష్ణచారి, ప్రధాన కార్యదర్శిగా గోగు విజయ్ కుమార్, కోశాధికారి గా సామల రమేష్,ఉపాధ్యక్షులు గా నాగబెల్లి శోభన్, దేవులపల్లి రాజు,కొట్టే శ్రీను, సహాయకార్యదర్శి గా గట్ల శ్రీను,బానొత్ శ్రీను,ఇజ్జగిరి రాంబాబు,ప్రచార కార్యదర్శి గా దుర్గాప్రసాద్, బిరుద రాజేష్,చిదిరాల రంజిత్, సలహా దారులు గా సుంచ సారయ్య,పూల పవన్,నాగబెల్లి బిక్షపతి,ఆక్టివ్ టీం గా నితిన్,చందు,భార్గవ్,సాయి,ప్రేమ్, చరణ్,దీపక్, మహేంద్ర,బండ కిరణ్,ప్రశాంత్,దాసరి అశోక్,మునిందర్,మోహన్ రావు,మురళి, కార్యవర్గ సభ్యులు గా గూడూరు గణేష్,పొడిశెట్టి రాజీ,దామెర వీరస్వామి, సిద్దబోయిన సారంగపాణి,బండి రాజమౌళి,సిద్దబోయిన లక్ష్మినారాయణ, తిమ్మిశెట్టి ప్రసాద్, బానొత్ సుమన్, మూడు రమేష్, బానొత్ కల్యాణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు కల్లూరి కృష్ణచారి మాట్లాడుతూ నేడు జరిగే హనుమాన్ నగరసంకీర్తన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కార్యక్రమం అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని అన్నారు.

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేదే కమ్యూనిస్టులు







**హసన్ పర్తిలో 26, 27 సిపిఐ జిల్లా మహాసభలు**

**సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**

శాయంపేట, మే 12, మేజర్ న్యూస్ సూర్య : పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. మండలంలోని మందారిపేట,గట్ల కానిపర్తి, సూరారం గ్రామాల భారత కమ్యూనిస్టు పార్టీ శాఖ మహాసభలు బండారి సాంబయ్య అధ్యక్షతన సోమవారం జరగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ శాయంపేట మండలంలో గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఈ నెల 26, 27 తేదీల్లో హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని, దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడి లను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైన పేదలకు అందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా 2వ మహాసభలు జరగబోతున్నాయని, జిల్లాలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపై చర్చించెందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం, మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు వల్లాల రమేష్, ఎండీ అంకుషావలి, సముద్రాల మణెమ్మ, బొంకురి కోమల, సుగుణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టణాధ్యక్ష బరిలో శంతన్ రామరాజు



**జిల్లా పరిశీలకులు రవళి రెడ్డికి దరఖాస్తు ఫారం అందజేత.**

మహబూబాబాద్ మే 12 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పట్టణాధ్యక్ష భారీ లో శంతన్ రామరాజు దరఖాస్తు చేశాడు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జిల్లా పరిశీలకులు కుంచనపు రవళి రెడ్డి దరఖాస్తులు తీసుకున్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గ్రామ స్తాయినుండి పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నాడు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న తన లాంటి నిఖార్సయిన పార్టీ నాయకులకు ఈ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం రావడం పట్ల హర్షం వెలిబుచ్చాడు. పార్టీకి నాయకత్వం వహించే అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని పార్టీ పటిష్ఠతకు, అభివృద్ధికి పాటు పడతానన్నాడు. ఎమ్మెల్యే మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డిల నాయకత్వంలో పార్టీలో కొనసాగుతూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నానని అన్నాడు. పార్టీ గురించి, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించానని అన్నాడు. క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ సైనికునిగా గత మూడు దశాబ్దాలుగా ఎంతో సేవ చేశానన్నాడు. ఏఐసిసి, పీసీసీ, డిసిసి ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశానన్నాడు. ఏదేమైనా తనకు పట్టణాధ్యక్షులుగా అవకాశం ఇస్తే పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నాడు.

### మిర్చి కల్లాల యజమాన్యంపై చర్యలు తీసుకోండి

### - ఏనుమాముల సిఐ కి నాయకుల వినతి



వరంగల్ టౌన్ ,మే 17 మేజర్ న్యూస్ సూర్య,మిర్చి కల్లాల వద్ద తొడిమెలను తగులబెడుతూ ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్న మిర్చి కొల్లాల యజమాన్యంపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం ఏనుమాముల సీఐ రాఘవేందర్ ను కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ మిర్చి కల్లాల యజమాన్యం కూలీలతో తొడిమెలు తీయించుకున్న అనంతరం అట్టి తొడిమెలను కల్లాల వద్ద తగలబెట్టడం వల్ల ప్రజలు శ్వాసకోశ, దగ్గు దమ్ము టీవీ, ఆస్తమా వ్యాధులతో పాటు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇట్టి సమస్యపై తాము గతంలో అనేకసార్లు మున్సిపల్, వ్యవసాయ మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇటీవల లాలా ట్రేడర్స్ వారు మిర్చి తోడిమెలను తగలబెట్టడం వల్ల భారీ ఎత్తున మంటలు లేవడంతో తాము పోలీసుల సహకారంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చామన్నారు. అయినప్పటికీ ఫైర్ ఇంజన్ కు మంటలు అదుపు కాకపోవడంతో జెసిబి డోజర్ లతో సుమారు మూడు గంటల పటు ఫైర్ సిబ్బంది పోలీసులు తాము అతి కష్టం మీద మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఇట్టి సమస్యపై తాము మిర్చి కల్లాల యాజమాన్యాన్ని అడుగగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పకుండానే బెదిరింపు ధోరణికి పాల్పడుతుండడంతో తాము ఏనుమాముల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. తమ ఫిర్యాదుపై స్పందించిన సీఐ రాఘవేందర్ మిర్చి కల్లాల యజమాని పిలిపించి మాట్లాడడంతో పాటు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముడుసు నరసింహ, ఈర్ల రాజేందర్, మచ్చర్ల స్టాలిన్, పిట్ట నగేష్, ల్యాగల బిక్షపతి, ఓర్సు అంజయ్య, ఉబిది సారంగంపాల్గొన్నారు.

# పార్టీ కోసం నిజాయితీగా శ్రమించిన ఏ ఒక్కరిని పార్టీ వదులుకోదు





### ఎసిసి చీఫ్ అబ్జర్వర్ రవళి రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పైముఖ్య సమావేశం ఏర్పాటు....

నెల్లికుదురు మే 12 మేజర్ న్యూస్(సూర్య) 2014 సంవత్సరం నుండి పార్టీ కోసంఅహర్నిశలో శ్రమించినఏ ఒక్కరిని పార్టీ వదులుకోదని పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి అన్నారు.సంస్థాగత నిర్మాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ముఖ్య సమావేశాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్,డిసిసి అధ్యక్షులుభరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి రవళి రెడ్డి మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూకష్టనష్టాలను ఎదుర్కొంటూటిఆర్ఎస్ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీ జెండా విడవకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పోరాడిన సీనియర్ నాయకులనుఅభినందించారు.పార్టీ కోసం కష్టపడిననాయకులనుపార్టీ పదవులలో ఉంచితేనే పార్టీచాలా కాలం తిరుగులేకుండా నడుస్తుందని అన్నారు.142 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,కాంగ్రెస్ పార్టీ జెండా మోయడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.2025 వ సంవత్సరాన్ని గ్రామాల నుంచి మొదలుకొని ఏఐసీసీ ఢిల్లీ వరకు కూడా సంస్థ గతనిర్మాణసంవత్సరంగా ప్రకటించారని,మీనాక్షి నటరాజ్ సలహా మేరకు పిసిసి నుండి గ్రామ శాఖ అధ్యక్షుల వరకు ఏ విధంగాగుర్తించాలో అని జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమించారని అన్నారు.అందులో భాగంగానేమహబూబాబాద్ అబ్జర్వర్లుగా నాగేశ్వరరావు,రవళి రెడ్డి ఇద్దరినినియమించడం జరిగిందని అన్నారు.2017 సంవత్సరంలోటిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనిఉన్న పార్టీని వదులుకొని కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి కృషి చేసిన వారు ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో తిరిగి టిఆర్ఎస్ లో చేరిన వారు ఉన్నారని,అలా చేరకుండా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కృషి చేసిన వారందరినీ,పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికిమొదటి ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు.పార్టీ కోసం 30, 40, 60 సంవత్సరాలుగా కృషి చేస్తున్న అని మాట్లాడుతున్నప్పటికీవారి సీనియారిటీని యువకులలో నింపి పార్టీని ముందుకు తీసుకురావాలని,65సంవత్సరాల వయసు లోపు ఉన్నవారికి గ్రామ శాఖ,మండల శాఖ అధ్యక్షపదవులు వర్తిస్తాయని,ఇందులో సీనియారిటీకి ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు.వేరే పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన వారినిపార్టీ కోసం ఎలా వాడుకోవాలి ఎటువంటి పదవులు అందజేయాలిఅనే ఉద్దేశంతో వేరే కేటగిరి ఉందనివచ్చే ఎన్నికలలోవాడుకుంటారా లేదా వేరే పదవులు ఇస్తారా అనేదిపార్టీ నిర్ణయం అని అన్నారు.పార్టీలోకి వచ్చిన వారు అభద్రతా భావానికి గురి కావద్దనిసీనియర్ నాయకులను చూసి భయపడవద్దని,కొత్తగా వచ్చిన వారిని భయపెట్టవద్దనికొత్త పాత అని తేడా లేకుండా అందరం కలిసి కృషి చేస్తేనే పార్టీ నిలబడుతుందని అన్నారు.మండల శాఖ అధ్యక్షులుగా గ్రామ శాఖ అధ్యక్షులుగా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారువారికి ఇచ్చిన ఫాంలో తప్పులు లేకుండా చూసుకోవాలని అన్నారు.పార్టీ పటిష్ఠానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిహెచ్ వెంకటేశ్వర్లు,లక్ష్మారెడ్డి, వలబోజు వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్య, డైరెక్టర్లు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు

# వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు

### వీరమరణం పొందిన జవాన్లనుస్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ



నెల్లికుదురుమే12 మేజర్ న్యూస్(సూర్య) దేశం కోసంఅనేక సేవలందించి ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ కాల్పులలోవీరమరణం పొందిన మురళి నాయక్ నిస్మరించుకుంటూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోబిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలోమండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి,తూళ్ళ వివేక్ అధ్యక్షతనకొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూదేశం కోసం ప్రాణాలు ఇచ్చిన గొప్ప జవాన్లు పుట్టిన భారతదేశాన్నికొనియాడారు.వీరమరణం పొందిన జవాన్లచరిత్రనుభవిష్యత్తు తరాలు స్మరించుకుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షులుయాసం రమేష్,ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీను,యువజన విభాగం డివిజన్ అధ్యక్షులుచిర్ర యాకాంతం గౌడ్,మునిగల వీడు మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు,ఆకుల జగ్గయ్య, గొట్టిముక్కుల ఆదిరెడ్డి, వీరగాని మల్లేశం గౌడ్, పాశం రమేష్. పెరుమాండ్ల ఉపేందర్, బత్తిని అజయ్ కుమార్, ఓరి పెల్లి వెంకటేష్, పెరుమాండ్ల సూరయ్య, రాజు యాదవ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

**కొనుగోలు కేంద్రాల్లో వేధిస్తున్న సమస్యలు**
**ఇబ్బందుల్లో రైతులు**
**చినిగిపోయిన గన్నీబ్యాగులు..**
**తేమ, తాలుశాతం పేరిట కోతలు**
**కొనుగోలు చేసినా లారీలు రాక కేంద్రాల్లోనే ధాన్యం**
**మిల్లుల వద్ద అన్‌లోడింగ్ కాక**
**లారీలు రోజుల తరబడి అక్కడే**
**ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు**
**అన్నదాతల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది**
**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి**



దేవరుప్పుల మే 12 మేజర్ న్యూస్ (సూర్య):ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తిప్పలు తప్పడం లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పండించడం ఒక ఎత్తు అయితే ఆ పంటను అమ్ముకోవడానికి రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తున్నదని, కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మినా లారీల లోడింగ్ ఓ సమస్యగా మారిందని, కాంటా అయిన ధాన్యం తరలించకపోవడంతో అక్కడే రైతులు కాపలా కాయాల్సి వస్తున్నదని, కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం పోయినా మిల్లుల వద్ద లారీలు రోజుల తరబడి అన్‌లోడింగ్ కాకపోవడంతో సమస్య మరింత జఠిలమవుతున్నాయని వీటన్నింటి మధ్యన చేసేది ఏం లేక రైతులు అడ్డికి పావుశేరు చొప్పున ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనీసం ప్రజా ప్రతినిధులు కొనుగోలు తీరుపై సమీక్షలు చేయడం లేదని, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ లేదని అన్నారు. ధాన్యం సేకరణలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నారని, లారీల కొరత ఇబ్బంది పెడుతున్నది అన్నారు. లోడింగ్ అన్‌లోడింగ్ సమస్యగా మారిందని, సరిపడా హమాలీలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మిల్లుల్లో ధాన్యాన్ని త్వరగా దింపుకోక పోవడంతో సమస్య మరింత జఠిలమవుతున్నది. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం పేరుకుపోతున్నదని బస్తాలు అలానే ఉండిపోతున్నాయని చాలా వరకు రైతుల ధాన్యం ఇంకా రోడ్లపైనే ఉందని ట్యాబ్‌లో ఎంట్రీ ఆలస్యం, చినిగిపోయిన గన్ని బ్యాగులు, గన్ని బ్యాగుల కొరత జిల్లా వ్యాప్తంగా ఉందని, తేమ తాలు పేరిట కోతలు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరితగతిన ధాన్యం కొనుగోలను చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# చేసిన బిల్లులు రాక చావలేక బతకలేక ఉపాధి హామీ పనికి వెళ్తున్నాం



**పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ సదానందం దంపతులు**

నడి కూడ మే 13 మేజర్ న్యూస్ సూర్య:నడి కూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం దంపతులు గత ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ అప్పులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పదవీకాలం ముగిసి రెండు సంవత్సరాల దగ్గరకు కావస్తున్న ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోయేసరికి చావలేక బతకలేక కుటుంబ పోషణ కోసం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలి పని చేసుకుంటూ కుటుంబం జీవనం కొనసాగిస్తున్నామని పులిగిల్ల గ్రామం మాజీ సర్పంచ్ సదానందం దంపతులు పత్రికా ముఖంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల బాగోగుల కోసం ఐదు సంవత్సరాలు అహర్నిశలు కృషిచేసి అధికారుల ఒత్తిళ్లత అప్పులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తే మా కుటుంబానికి ఈ గతి పట్టిందని గ్రామాలలో మళ్ళీ ప్రథమ పౌరులుగా నూతనంగా గెలుపొందాలంటే నిలబడాలన్నా కూడా ఈ ప్రభుత్వాలు చేస్తున్న వైనాన్ని చూసి ఒంట్లో వణుకు పుడుతుందని ఇప్పటికైనా



రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామాలలో మాజీ సర్పంచ్లు చేసిన బిల్లుల నిధులు వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను రోడ్డున పడకుండా ఆదుకోవాలని లేక పోతే మాజీ సర్పంచ్ల కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవడం ప్రారంభం కావడం జరుగుతుందని అన్నారు.

# ప్రభుత్వమే పట్టాలు ఇచ్చి తిరిగి తీసుకోవాలనే ప్రయత్నం



**పేదల భూములను తీసుకోవాలనే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్**
**పేదలకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా నిలిచి భరోసా కల్పిస్తుంది**
**- బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం**

దేవరుప్పుల మే 12 మేజర్ న్యూస్ (సూర్య):గతంలో ప్రభుత్వం పేదలకు పంచిన భూములను అభివృద్ధి పేరిట తిరిగి తీసుకోవాలనే ప్రయత్నాన్ని విరమించుకోవాలని బీఎస్పీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలోని చిన్నమాడూర్ గ్రామ రెవెన్యూ పరిధి రంబోజిగూడెంలో భూమి సర్వే నెంబర్ 524 525 526 527 లో ప్రభుత్వ భూమి 48 ఎ 11 గుంటల భూమిని 2008 వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 68 మంది భూమీ లేని ఎస్సీ ఎస్టీ బీసీ ఓబిసి కులాలకు చెందిన పేదలకు ఒక్కొక్కరికి 18 గుంటల చొప్పున భూమి పంపిణీ చేసి పట్టాలు ఇచ్చారు. వారు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా భూమీ లేని 25 మంది పేద వారిని గుర్తించి వారికి కూడా పట్టాలు పంపిణీ చేసారు. 527 సర్వే నెంబర్ లో ఉన్న భూమిని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం బబుల్ బెడ్ రూమ్ లకు, హరితహారానికి, క్రీడా ప్రాంగణానికి డంప్ యార్డ్ కూడా వినియోగించింది. ఎంతో మంది భూమీ లేని పేదలకు పంపిణీ చేసిన ఈ భూములను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రైతుల నుంచి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే ఈ ఆలోచనను ప్రేమించుకోవాలని అన్నారు. రైతులను రాజులు చేస్తామని చెప్తున్న ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి భూముల్లో జోక్యం చేసుకోకూడదని విజ్ఞప్తి చేస్తున్నామని ఒకవేళ అలాంటి ప్రయత్నాలు ఆపలేక పోతే వారి పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ అండగా నిలిచి భరోసా కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ పి పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు చింత గణేష్ లబ్ధిదారులు పాలఅడుగు యాదగిరి మహంకాళి మధు ఇటికాల నవీన్ దుబ్బాక శ్రీనివాస్ బాషిపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.